


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

గురువారం | 7 | మే | 2026 | పేజీలు 14 | www.manamepaper.com


నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ-రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పాల్గొన్నారు.



## యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే
# ఉపాధి సాధ్యం

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా
- టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు
- మెగా జాబ్‌మేళాలో 77 కంపెనీలు.. 4 వేల ఉద్యోగ అవకాశాలు
- పెద్దపల్లిలో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, మే 06 (మనం ప్రతినిధి) :** ఈ సందర్భంగా మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నాలెడ్జ్ సెంటర్లు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా పెద్దపల్లిలో టాస్క్ (టి ఏ ఎస్.కె) రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందగా, 261 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉపాధి పొందినట్లు పేర్కొన్నారు. నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, మంత్రి, ఎమ్మెల్యేల పట్ల గౌరవం ఉన్నప్పటికీ యువతకు తగిన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్, ఎంసీఏ, ఎంఏ మ్యాథ్స్, ఎంఏ ఫిజిక్స్ వంటి విద్యార్హతలు ఉన్నా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు.. - మిగతా 2లో..

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

పెద్దపల్లి టౌన్ మే 06 (మనం న్యూస్) : ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో బుధవారం నిర్వహించిన రైతు వారోత్సవంలో ముఖ్యతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్బంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. 2లో..




## కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

2



# వెయ్యి కార్లు.. 250 బస్సుల్లో జన సమీకరణ

**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి**

**బండి సంజయ్ కుమార్**



కరీంనగర్ మే 6(మనం బ్యూరో)..ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 10న సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చుట్టు పక్కల జిల్లాల నుండి భారీ ఎత్తున జనాన్ని సమీకరించే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. గత నాలుగు రోజులుగా కరీంనగర్ లోనే మకాం వేసి ఇతర కార్యక్రమాలను పక్కనపెట్టి పార్టీ నేతలతో జన సమీకరణపై సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు. మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కంటెస్టెట్ కార్పొరేటర్లతోనూ మీటింగ్ లు నిర్వహించారు. జిల్లాల వారీగా మండలాల అధ్యక్షులతో, జిల్లా అధ్యక్షులతోనూ భేటీ అయ్యారు. గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల వారీగా జన సమీకరణ లక్ష్యాన్ని నిర్దేశించారు. మండలాల వారీగా జన సమీకరణపై ఇంచార్జీలను నియమించారు. అట్లాగే మోదీ సభకు జన సమీకరణ విషయంలో రాష్ట్ర నాయకత్వం జిల్లాల వారీగా ఇంఛార్జీలుగా నియమించిన సంగతి తెలిసిందే. అందులో భాగాం కరీంనగర్ జిల్లా ఇంఛార్జీగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిరిసిల్ల జిల్లా ఇంఛార్జీగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సైతం జిల్లాల వారీగా పార్టీ నేతలతో మీటింగ్ నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని బస్సులు కావాలి? ఎన్ని కార్లు కావాలనే వివరాలను నేతల నుండి వివరాలు తీసుకున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా నేతల నుండి తీసుకున్న వివరాల ప్రకారం... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఏకంగా వెయ్యి కార్లు, 250 బస్సులను ఏర్పాటు చేసి వేలాది మందిని మోదీ సభకు తరలించాలని నిర్ణయించారు. దీంతోపాటు మోదీ సభకు తరలివచ్చేందుకు చాలా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ నేతల నుండి సమాచారం రావడంతో వారికి రవాణా, మంచి నీళ్లు, భోజన సదుపాయలు కల్పించి మోదీ సభకు తీసుకురావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ సభకు జన సమీకరణ విషయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచేలా జనాన్ని సమీకరించాలని సూచించారు. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపటి నుండి సికింద్రాబాద్ లోనే మకాం వేయనున్నారు. పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు సిటీ నుండే భారీ త్తున జనాన్ని సమీకరించడంపైనే ప్రత్యేక దృష్టి సారించనున్నారు. అందులో భాగంగా సిటీ నుండి బారీగా జనాన్ని తరలించేలా ప్రణాళిక రూపొందించారు. అందులో భాగంగా నేడు ఉదయం 11 గంటలకు ముషీరాబాద్ అసెంబ్లీ నేతలతో బర్కత్ పురాలోని సిటీ కార్యాలయంలో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి ఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ లక్ష్మన్ సైతం హాజరుకానున్నారు. అట్లాగే సాయంత్రం 5 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలోని సురభి గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు. అట్లాగే ఎల్లుండి పార్టీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. సాయంత్రం పాదయాత్ర ద్వారా ఇంటింటికీ వెళ్లి సభకు ఆహ్వానించేలా షెడ్యూల్ రూపొందించారు. మరోవైపు సిటీలోని బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు, నాయకులంతా తమ తమ డివిజన్ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి మోదీ సభకు ఆహ్వానించాలని సూచించారు.

# కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలి

**రైస్ మిల్లుల్లో ధాన్యం వేగంగా అన్ లోడింగ్ చేయాలి**

**హమాలీల సంఖ్య పెంచాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లి మండలం కొదురుపాకలోని కొనుగోలు కేంద్రం, జెగ్గారావుపల్లిలోని రైస్ మిల్లులో తనిఖీ, వేములవాడ అర్బన్ మండలం అనుపురం కొనుగోలు కేంద్రంలో పరిశీలన**

బోయినపల్లి/వేములవాడ, మే 6(మనం న్యూస్ ): జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామం, వేములవాడ అర్బన్ మండలం అనుపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? రైస్ మిల్లులకు ఎంత తరలించారు? తదితర విషయాలపై ఆరా తీశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకానికి అనుగుణంగా లారీలు సమకూర్చాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రైతులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉందని, ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు.

**హమాలీల సంఖ్య పెంచాలి**

బోయినపల్లి మండలం జెగ్గారావుపల్లి గ్రామంలోని సుహాస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నిలువలు, అన్ లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు హమాలీల సంఖ్య వెంటనే పెంచాలని, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వేగంగా అన్ లోడింగ్ వేగంగా చేయించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్లైన్ ఎంట్రీని పూర్తి చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ లు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం

**మొదటి పేజీ తరువాయి**

సాధ్యం కాదని యువత గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ రోజు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొని 4 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ముందుకు వచ్చాయని, అయితే 1500 మంది మాత్రమే షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. గోల్డ్ మెడలిస్ట్‌లు అయినా సరే సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ లేకపోతే పరిశ్రమలకు పనికిరావని పేర్కొన్నారు. యువతకు తగిన నైపుణ్యాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ సెంటర్లు, టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొంటూ, ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు పెంచేందుకు భారీ పెట్టుబడులను తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనుకునే పెద్దపల్లి యువతకు స్కిల్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించడం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డిఈఈటి) దేశంలోనే ప్రత్యేకమైన వేదికగా ఉందని, ఇందులో నమోదు చేసుకుంటే అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి తగిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేదికలో నమోదు కావాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. యువత నూతన సాంకేతికతలను ఆచరించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిస్తూ, యువత సంక్షేమం కోసం ప్రతి నిమిషం పనిచేసే ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నరని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. గతంలో పెసర్లు, జొన్నలు, కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇది రైతులకు లాభదాయకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు. మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరే అన్న వారు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం చేస్తున్న పనులను చూసి, సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, ప్రస్తుతం ఆయిల్ ఫాం కు మంచి డిమాండ్ ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైసుమిల్లర్లను, అధికారులను ఒప్పించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కిలో కటింగ్ కూడా లేకుండా కొనుగోళ్లు జరిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పది నుంచి పదిహేను కిలోల కటింగ్లు చేస్తూ మిల్లర్లు, ప్రజాప్రతినిదులు కుమ్మక్కయ్యారన్నారు. ఆ సమయంలోను తాను రైతుల పక్షాన పోరాడడం జరిగిందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసిన పంటలను అమ్ముకోవటానికి వస్తే వారిని వంచించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతినని, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా తెలియజేస్తే పరిష్కారం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం.. తూకం వేస్తాం

**- మంత్రి వివేక్ వెంకటస్వామి**



జైపూర్, మే 6 (మనం న్యూస్): అకాల వర్షాలతో తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అన్నదాతలు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి బుధవారం సోషల్ మీడియా వేదికగా భరోసా ఇచ్చారు. జిల్లా అధికారులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయాలని, ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని కలెక్టర్ కుమార్ దీపక్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా చెన్నూర్ నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి ఎకరాను సర్వే చేయించి, బాధిత రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. "రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది" అనే నినాదంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఈ ఆపత్కాలంలో రైతులకు అండగా ఉండి పరిహారం ఇప్పించే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్**

జైపూర్ , మే : 6 (మనం న్యూస్) : రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లిస్తూ పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.బుధవారం జైపూర్ మండలంలోని టేకుమట్ల, ఇందారం, షెట్‌పల్లి,నర్సింగాపూర్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలని,అధికారులు తూకం ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలతో పాటు తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల వివరాలను ఆధార్ కార్డుల ద్వారా ధ్రువీకరించి, నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని సేకరించాలని, విక్రయించిన ధాన్యానికి సంబంధించిన నగదును నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉప్కమల్ల రవి,పిడుగు వెంకటి తదితరులు పాల్గొన్నారు.



# వస్త్ర పరిశ్రమలకు కోటి చీరల ప్రభుత్వ ఆర్డర్



### ప్రభుత్వ ఆర్డర్ ను గడువులోగా పూర్తి చేయాలి

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### హాజరైన హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, మే –06(మనం ప్రతినిధి ): రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమలకు ప్రజా ప్రభుత్వం కోటి ఇందిరా మహిళా శక్తి నూతన చీరల ఆర్డర్ ను అందజేసిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. గత ఏడాది 6 కోట్ల 85 లక్షల చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం అందజేసిందని, ఈ ఏడాది రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 130 మ్యాక్స్ సంఘాలతో పాటు కరీంనగర్ జిల్లా గర్షకుర్తి, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, జనగాం, యాదాద్రి జిల్లాలకు కలిపి మొత్తం 7 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చిందని, వీటిలో 95 లక్షల చీరలు (6.3 మీటర్ల పొడవు), 5 లక్షల చీరలు (9 మీటర్ల పొడవు) ఉన్నవి ఆర్డర్ ఇచ్చారని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మొత్తం కోటి చీరల ఆర్డర్ ను అందజేసే కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా.. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన రంగుల చీరలను ఆవిష్కరించారు.

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోటి మంది మహిళలకు కోటి చీరలు ఇవ్వాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే వస్త్ర పరిశ్రమ సంక్షేమం .. ఆర్థిక వృద్ధికి ఈ ఆర్డర్లు ఎంతో మేలు చేస్తాయని వెల్లడించారు. గత ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ పూర్తి చేసిన వస్త్ర పరిశ్రమ బాధ్యులను అభినందించారు.సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 60 లక్షల చీరలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరలు, గోచి చీరలు 5 లక్షలు మొత్తం కోటి చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిందని వెల్లడించారు. ఇప్పటికే బకాయి ఉన్న దాదాపు రూపాయలు 352 కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళు న్నారని స్పష్టం చేశారు. వస్త్ర పరిశ్రమ కు ఉపయోగపడేలా వేములవాడలో రూ. 50 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి యారన్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, 90 శాతం క్రెడిట్ పై యార్న్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వస్ర పరిశ్రమను అభివృద్ధిలోకి తీసుకురావాలని అన్ని కార్యక్రమాలను చేపడుతు న్నదని, పరిశ్రమలోని బాధ్యులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ వెంట ఉందని, అభివృద్ధికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఆర్టీసీ సమ్మెను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చించి వారి సమస్యకు పరిష్కారం చూపిందని గుర్తు చేశారు. దీంతో ఆర్టీసీలోని దాదాపు 40 వేల మంది కార్మికులకు మేలు చేకూరుతుందని వివరిం చారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని, ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు పక్కా కార్యాచరణతో ముందుకెళ్తుందని వెల్లడించారు. నేతన్నకు భద్రత కింద రూ. 5 లక్షల బీమా ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని అలాగే చేనేత కార్మికులకు రూపాయల లక్షలు రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 25 హెచ్ పీ ల వరకు విస్తరణ, కేటగిరీ మార్పు, ఇతర సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల ఆదేశాల మేరకు ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరిస్తున్నామని తెలిపారువస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ఉపాధికి భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు.

అనంతరం హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ మాట్లాడుతూ..వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళాశక్తి చీరలు నాణ్యతతో ఉన్నాయని రానున్న ప్రభుత్వ ఆర్డర్లో కూడా నిబంధనల ప్రకారం నాణ్యతతో తయారు చేయాలని సూచించారు. చీరల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వ లక్ష్యం వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించడం అలాగే మార్పు తీసుకురావడం ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. సిరిసిల్ల అలాగే ఇతర ప్రాంతాల వస్త్ర పరిశ్రమ బాధ్యులు సొంతంగానే చీరలు ఇతర వస్త్రాలు నేస్తూ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. మిగతా యజమానులు ఆసాములు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఆర్థికంగా సాయన్న సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వస్ర పరిశ్రమ స్వయం సమృద్ధి సాధించాలని మార్కెట్తో అనుసంధానమై ఉండాలని ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా శక్తి చీరలను ప్రజా ప్రభుత్వం అందజేసిందని, దీంతో పరిశ్రమకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి అవకాశం ఉంటుందని వెల్లడించారు. వస్ర పరిశ్రమ యజమానులు ఆసాములు కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడకుండా యారన్ బ్యాంక్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు మార్కెట్లో వస్తున్న మార్పులను గమనిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్థానిక వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళా శక్తి చీరలు పండుగలు, ఇతర కార్యక్రమాల్లో మహిళలు ధరించడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా చీరలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల శ్రమ, పనితనానికి ఈ చీరలు గుర్తుగా ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాములు నాయక్, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర రావు, ఏడీ సంతోష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హుల దగ్గరకు చేరాలంటే అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలి



మంథని మే06(మనం న్యూస్) ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల దగ్గరకు చేరాలంటే అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీలు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంథని ఆర్ఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంథని నియోజక వర్గంలోని కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మలహర్రావు,పలిమెల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులు వారి చేతుల మీదుగా అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు ఇచ్చి ప్రభుత్వ సేవలు ఇంకా వేగంగా అందేలా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు,ఎంపీ గడ్డం వంశీయులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల దగ్గరకు చేరాలంటే అధికారులు కట్టుదిట్టంగా పని చేయాలని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు నేరుగా లాభం చేకూరేలా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మహిళల సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రత,పిల్లల పోషణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని వివరించారు.అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తడిసిన ప్రతి వరి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు స్పష్టంగా సూచించారు.ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజలు,లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అకాల వర్షం.. అపార నష్టం





దండేపల్లి ఏప్రిల్ 6(మనం న్యూస్) : మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తూకం వేయకముందే కళ్ళల్లోనే తడిసి ముద్దయిపోయింది. తూకం వేసిన ధాన్యం బస్తాలు కూడా తడిసి పోయాయి. దీంతో రైతు దిక్కు తోచని పరిస్థితిలో పడిపోయాడు. గాలివానకు భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. నర్సాపూర్ గ్రామానికి చెందిన శాతరాజు సతీష్ కు చెందిన ఇల్లు ఇంట్లోని వస్తువులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సుమారు వందకు పైగా స్తంభాల వరకు గాలి వానకు పడిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

**తూకం వేసిన ధాన్యం తరలింపులో జాప్యం**

వరి కోతలు మొదలై ఇరవై రోజులు కావస్తున్న తూకం వేయడంలో ఆలస్యం జరిగింది. తూకం వేసి సుమారు వారం రోజులు కావస్తున్న ధాన్యం తరలింపులో జాప్యం జరగడంతో అకాల వర్షానికి తడిసి ముద్దయిపోయింది. దీంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.

**గాలివానకు లేచిన పైకప్పులు కూలిన గోడలు**

గాలివాన బీభత్సానికి నర్సాపూర్ గ్రామానికి చెందిన సాతారాజు స్వామికి చెందిన ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. ఇంట్లోని వస్తువులు కూడా ధ్వంసం అయ్యాయి. మండల కేంద్రానికి చెందిన గొట్ల రామన్న ఇంటి పై కప్పు లేచిపోయింది. ఆదుకోవాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నారు.

**స్తంభించిన విద్యుత్ సరఫరా..అంధకారంలో పలు గ్రామాలు**

మంగళవారం అర్ధరాత్రి గాలివాన సృష్టించిన బీభత్సానికి మండలంలో సుమారు వందకు పైగా విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీంతో పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారులు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గార్మెంటరీ యూనిట్‌కు శంకుస్థాపన



మంథని,మే6(మనం న్యూస్)ఉపాధి అవకాశాల విస్తరణకు తోడ్పడే విధంగా రూ.7 కోట్లు30 లక్షల వ్యయంతో నిర్మించబోయే గార్మెంటరీ యూనిట్‌కు గంగాపురి వద్ద మంత్రి శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ గార్మెంటరీ యూనిట్ ద్వారా స్థానిక మహిళలు, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోనే ఉపాధి అవకాశాలు సృష్టించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ యూనిట్ స్థాపనతో మంథని పరిసర ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి దోహదం కలుగుతుందని, ముఖ్యంగా మహిళా స్వయం ఉపాధి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సేవకు పున:రంకితమవుతా

మంథని మే06 : (మనం న్యూస్) మంథనిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పదవి అవకాశం ఉన్నంత వరకు రైతుల సేవకు పున:రంకితం అవుతానని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్ డైరెక్టర్లతో కలిసి పర్సన్ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సంఘ పర్సన్ ఇంచార్జి కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ మళ్లీ వచ్చిన పదవి అవకాశంతో రైతుల సేవే పరమావధిగా పని చేస్తామని స్పష్టం చేశారు. అయితే గతంలోనే సింగిల్ విండో పాలకవర్గాల గడువు తేది14.02.2025తో ముగిసి పోయిన అనంతరం 24. ఫిబ్రవరి.2025న రాష్ట్ర ప్రభుత్వం పాలకవర్గాల గడువును 6 నెలలు పొడిగించిందని అన్నారు.మొదటిసారి ఇచ్చిన గడువు ముగియడంతో తిరిగి 03 సెప్టెంబర్2025న మరో 6 నెలలు గడువును పొడిగిస్తూ 2వ సారి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని,ఆ గడువు మ-ుగియకముందే అర్ధాంతరంగా పాలకవర్గాలను 19. డిసెంబర్2025న రద్దు చేసిందన్నారు. పాలకవర్గాల పొడిగింపుపై హైకోర్టులో దావా వేయగా, పాలకవర్గాలను తిరిగి యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు తాము పర్సన్ ఇన్ చార్జీలుగా బాధ్యతలు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం,సహకార శాఖ కమిషనర్,జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఈ మేరకు సింగిల్ విండో కార్యాలయంలో సంఘ మానిటరింగ్ అధికారి కె.అనిల్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ సమక్షంలో పర్సన్ ఇన్ చార్జిగా కొత్త శ్రీనివాస్,డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు.పర్సన్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టడం ఆనందదాయకంగా ఉందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు అన్నారు. ఐటి,పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు నాయకత్వంలో సహకార సంఘ అభివృద్ధికి,రైతుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు,పెద్దిరాజు ప్రభాకర్,రావికంటి సతీష్ కుమార్,సిరిముర్తి ఓదెలు,లెక్కల కిషన్ రెడ్డి,కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి,ఉడుత మాధవి,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## మంథనిలో మంత్రి శ్రీధర్ బాబుకు ఘన సన్మానం



మంథని మే06(మనం న్యూస్)మంథని నియోజకవర్గం వర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద దళిత వాడలను మౌలిక వసతులతో అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి మంథని నియోజకవర్గనికి 15 కోట్లు,మంథని మండలానికి 3కోట్ల 30లక్షలు మంజూరు చేసినందుకు బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, మంథని సత్యం, కాంగ్రెస్ పార్టీ మంథని మండలవర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,ఎస్సీ సెల్ మంథని మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, మాజీ సర్పంచ్ చంద్రు రాజమల్లు,లు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.

## రానున్న రోజుల్లో బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వస్తుంది



మంథని మే06(మనం న్యూస్) రానున్న రోజుల్లో బిజెపి తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తుందని చెప్పడానికి పశ్చిమ బెంగాల్ అస్సాం ఎన్నికలు నిదర్శనమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునీల్ రెడ్డి మాట్లాడారు.ఇతర పార్టీలు ఎన్ని ప్రలాభాలకు గురిచేసిన నరేంద్ర మోడీ నాయకత్వం బిజెపి సేవలను,గుర్తించి భారీ మెజార్టీతో బిజెపి అధికారంలోకి రావడం జరిగిందన్నారు.మమతా బెనర్జీ రాక్షసా పాలనను ప్రజలు ఛీ కొట్టి,దేశ ద్రోహులకు స్థానం లేకుండా బెంగాల్ ప్రజల తీర్పు యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఒక్క సాధారణ మహిళను కూడా ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత బీజేపీకె దక్కుతుందని,కాంగ్రెస్ ఏ రాష్ట్రములో కూడా ఉనికి నిలుపుకోలేకపోయిందన్నారు.యువత దేశానికి ఆదర్శంఅని, ఐదు రాష్ట్రాల్లో జరిగిన యువత ప్రధాన పాత్ర పోషించడం జరిగిందన్నారు.డబ్బు మద్యం,ఏవి కూడా గెలవలేకపోయాయనీ, దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారన్నారు.అందుకే నరేంద్ర మోడీ అభివృద్ధిని దేశమంతటా విస్తరించడానికి బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్,బోగోజు శ్రీనివాస్,రాపర్తి సంతోష్,పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్,పట్టణ జనరల్ సెక్రెటరీలు సామలఅశోక్,ఎడ్ల సాగర్,మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు కారంగుల రాజశేఖర్, సీనియర్ నాయకులు బోయినినారాయణ, వోజ్జల.మురళికృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామోజు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

మంథని మే6(మనం న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన దెబ్బేట సదయ్య కు చెందిన బర్రె విద్యుత్ షాక్ తో మృతి చెందింది. రోజు మాదిరిగా మేతకు వెళ్లిన బర్రె కరెంట్ ట్రాన్స్ఫార్మర్ షాక్ తో మృతి చెందిందని సదయ్య తెలిపారు.సుమారు 60 వేల రూపాయల విలువ గల బర్రె మృతి చెందడంతో తనకు నష్టం వాటిల్లిందని, విద్యుత్ శాఖ అధికారులు తమకు న్యాయం చేయాలని దెబ్బేట సదయ్య కోరారు.

## రైతుల ఇబ్బందులకు కాంగ్రెస్ నాయకులే బాధ్యత వహించాలి

- మంత్రి ఇలాఖాలో గింజ కొనకపోవడం అవమానమే
- కేంద్రం ఇంచార్జీ నియమించకపోవడం విడ్డూరమే
- అధికారుల నిర్లక్ష్యంతోనే వడ్లు తడిసిపోయినయ్
- కాంటాలు పెట్టకపోతే రోడ్డు దిగ్భందం చేస్తం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని మే06(మనం న్యూస్) : మంథని మండలం అడవిసోమన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సెంటర్ ఇంచార్జీ నియామకంలో మంథని ఎమ్మెల్యే, ఆయన తమ్ముడి పంచాయతీతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసహనం వ్యక్తం చేశారు. మంథని మండలంలోని అడవిసోమన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి అకాల వర్షంతో తడిసన ధాన్యంను పరిశీలించారు.కేంద్రం ప్రారంభించినా ఇప్పటి వరకు గింజ కొనుగోలు చేయకపోవడంపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే పోలీస్ పహారాలో మంథనిలోని మార్కెట్ యార్డును సందర్శించి ఎలాంటి ఇబ్బందులు లేవని,సక్రమంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేవలం రాత్రి విపత్తు తప్ప మరోప్రమాదం ఏమీ లేదన్నారని ఆయన విమర్శించారు. మంథని ఎమ్మెల్యే బుల్లెట్ ప్రూఫ్ కార్లలో తిరుగుతుంటే ఏమీ కనబడటం లేదని, ఆయన తర్వాత ఆయన తమ్ముడిని బుల్లెట్ ప్రూఫ్ కార్లలో పోలీస్‌పహారాలో తిప్పుతాడని ఆయన ఎద్దేవా చేశారు. అడవిసోమన్‌పల్లి ప్రధాన రహదారి పక్కనే ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ పంటను తీసుకువచ్చి నెల రోజులు గడుస్తున్నా కాంటాలు పెట్టలేదని, రైతులు రోడ్డెక్కి ధర్న చేస్తే హుటాహుటీని కాంటాలు, గన్నీసంచులు తీసుకువచ్చారే కానీ కొనుగోళ్లు మాత్రం ప్రారంభించలేదన్నారు.ఇప్పటి వరకు ధాన్యం సేకరణ మొదలు పెట్టకపోవడంతో అకాల వర్షానికి కేంద్రంలో యాభై శాతం వడ్లు తడిసిపోయాయని, మరోసారి వర్షం కురిస్తే మొత్తం తడిసిపోతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రం ఇంచార్జీ నియామకంలో మంథని ఎమ్మెల్యే ఒకరిపేరు,ఆయన తమ్ముడు మరొకరి పేర్లు చెప్తుండటంతో ఇంచార్జీని నియమించడంలేదని, అన్నాతమ్ముళ్ల తగువులాటలో కళ్లం బోసిపోయి తమకు తీరని నష్టం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.మంత్రి ప్రాతినిధ్యం వహించే మండలంలో ఇంకా ఒక్క గింజ కొనుగోలు చేయకపోవడం అవమానమేనని ఆయన విమర్శించారు.జిల్లా కలెక్టర్ సైతం కాంగ్రెస్ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడని, ప్రజలకు ఐదు పైసల పని చేయకుండా కాంగ్రెస్సోళ్లు ఏ పని చెప్పినా చేస్తున్నాడని అన్నారు.కలెక్టర్ ఐఏఎస్ చదువుకుంది కాంగ్రెస్ జెండా మోయడానికి కాదనేది గుర్తించాలని ఆయన హితవు పలికారు. కేంద్రాలను పర్యవేక్షించి అక్కడి సమస్యలను పరిష్కరించాలే కానీ రైతులను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. అడవిసోమన్‌పల్లిలో రైతుల ఇబ్బందులకు కాంగ్రెస్ నాయకులే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆనాడు ఎన్నికల సమయంలో గ్యారెంటీ కార్డు పట్టుకుని అనేక మాయమాటలు చెప్పారని,ఈనాడు సైతం తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఉన్నన్ని రోజులు ప్రజలు సంతోషంగా ఉండరని,ప్రజలు ఎనాడైతే తిరస్కరిస్తారో ఆరోజునే సంతోషంగా ఉంటారన్నారు. మంథని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అడవిసోమన్‌పల్లి కేంద్రంలో కొనుగోళ్లు మొదలుపెట్టాలని, కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు,లేని పక్షంలో మంథని కాటారం రోడ్డును దిగ్భందిస్తామని, రైతులను న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ కమిటీలతో సహకార సంఘాలు 'దివాళా'




కోరుట్ల మే 6 (మనం న్యూస్) : రాష్ట్రంలో సహకార సంఘాల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నామినేటెడ్ కమిటీల నిర్ణయంపై యకీన్‌పూర్ సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు వెలువరించిన తీర్పు మేరకు బుధవారం ఆయన కోరుట్ల మండలం యకీన్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పర్సన్ ఇన్చార్జ్‌గా వ్యవహరించిన సీఈఓ నుంచి ఆయన పగ్గాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్లకు, ఆయనకు, పాక్స్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలోనర్సారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "సహకార సంఘాలకు నామినేటెడ్ కమిటీలను నియమించాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీలను పక్కన పెట్టి, రాజకీయ లబ్ధి కోసం నామినేటెడ్ పద్ధతిని ప్రవేశపెడితే సహకార సంస్థలు అధోగతి పాలుకావడం ఖాయం. ఈ నిర్ణయం వల్ల సంఘాలు దివాళా తీసే ప్రమాదం ఉంది.రైతు ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోం. నామినేటెడ్ కమిటీల దిశగా అడుగులు వేస్తే మళ్లీ కోర్టు గడపతొక్కుతాం" అని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. న్యాయం ఎప్పుడూ ధర్మం వైపే ఉంటుందని, అందుకు మా పునరాగమనే నిదర్శనమని ధీమా వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని

నర్సారెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతామని తెలిపారు. అన్నదాతలకు అండగా ఉంటూసొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చేపూరి జీవన్ రెడ్డి, సీఈఓ మహ్మద్ తాజాద్దీన్ బాబా, డైరెక్టర్లు మ్యాదరి రాజం, ఎర్ర భాగ్య, పుటుకపు నర్సారెడ్డి, వరికంటి సాగర్, జక్కని గణేశ్, కొమ్ముల మోహన్ రెడ్డి, సుదవేని శ్రీనివాస్, గడ్డం పద్మ, కాటిపెల్లి గంగారెడ్డి, సల్ల జనార్ధన్, సొసైటీ సిబ్బంది బద్ది భాస్కర్, దేవ రవి కుమార్, ఇల్లుటపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరుగు కోతలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధ్యత వహించాలి..!



గంగాధర, మే 06, ( మనం న్యూస్ ) : చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరుగు పేరుతో అదనపు ధాన్యం తూకం వేస్తున్న దోపిడీకి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గంగాధర చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు బీజేపీ నాయకులు రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై నిప్పులు చెరిగారు. నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే 'బి-గ్రేడ్'గా మారుస్తూ, క్వింటాల్‌కు రూ. 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు. చొప్పదండి నియోజకవర్గంలో రైతులను నిలువునా ముంచే కొత్త తరహా దోపిడీకి తెర లేపారని ఆయన ఎద్దేవా చేశారు. ఉద్దేశ పూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, దీనివల్ల 17 శాతం ఉండాల్సిన తేమ శాతం 11 శాతం కు పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాల్‌కు అదనంగా 6 కిలోల ధాన్యాన్ని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌సీఐ నిబంధనల కంటే తాలు తక్కువగా ఉన్నప్పటికీ, అధికార పార్టీ అండతో మిల్లర్లు చెలరేగి పోతున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో ఏ ఒక్క తహసీల్దార్ కూడా కొనుగోలు కేంద్రాలను సందర్శించకపోవడం వెనుక ఉన్న మర్మమేంటని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో సంచికి 5-6 కిలోల తరుగు తీసి రైతులకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు అదే పని చేస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎలాంటి తరుగు కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను వెంటనే రెట్టింపు చేయాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని బి-గ్రేడ్ కింద కొంటున్న మిల్లర్లపై, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చేయాలని, రైతు ప్రయోజనాలను గాలికొదిలేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా కోశాధికారి జిల్లా వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దూలం కల్యాణ్, మాజీ మండల అధ్యక్షులు కోల అశోక్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు తూమ్ నారాయణ, సర్పంచులు మల్యాల వినయ్ సాగర్, గుండెల్లి మల్లేశం, గంకిడి చంద్రారెడ్డి, ఉప సర్పంచులు గుండారపు మధు, గాలిపెల్లి శ్రీనివాస్, చంద్రశేఖర్, జిల్లా నాయకులు వినుకొండ నరసింహారెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు ఆకుల మనోహర్, మండల నాయకులు రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, బొమ్మకంటి రాజిరెడ్డి, సుద్దాల వంశీకృష్ణారెడ్డి, పృథ్వి గౌడ్, దయ్యాల ప్రణయ్, పుల్కం లక్ష్మణ్, రావుల సత్యనారాయణ, రేగుల భార్గవ్, గరిగంటి సుమన్, సుంకరి అనిల్, వోద్నాల రాజు, బత్తిని శ్రీధర్, దాసరి ఆంజనేయులు, తుమ్ కరుణాకర్, పలమారి శ్రీనివాస్, సర్వ వినోద్, చిందం ఆంజనేయులు, దేశెట్టి శ్రీనివాస్, మిట్ట గోపి, వేముల గంగన్న, గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్ళు వేగవంతం చేయాలి



జమ్మికుంట, మే 6 (మనం న్యూస్):ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను విక్రయించేందుకు అన్నదాతలు వారం రోజులుగా జమ్మికుంట కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నారని వెంటనే కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, లారీల కొరత సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. జమ్మికుంట కొత్త మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ... గత నెల 29న అట్టహాసంగా ప్రారంభించిన కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 10% కూడా కొనుగోలు చేయలేదని, కొనుగోలు కేంద్రంలో రోజుల తరబడి అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారని, వెంటనే కొనుగోళ్ళు యుద్ధ ప్రాతిపదికన జరపాలని, తూకం వేసిన బస్తాలు లిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 30 వేల క్వింటాళ్ల మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి సిద్ధంగా అన్నదాతలు ఎదురుచూస్తున్నప్పటికీ మార్క్ ఫెడ్ అధికారుల నిర్లక్ష్యం వహించడం మూలంగా అన్నదాతలు అరిగోశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిల్వ చేయడానికి గోడౌన్ సమస్య తీవ్రంగా ఉందని, రవాణా కోసం లారీల సమస్య ఉందని నిర్వాహకులు చెబుతున్నారని, సమస్యలు పరిష్కరించాల్సిన అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఒకవైపు వాతావరణ శాఖ అకాల వర్షాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నప్పటికీ కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. మార్కెట్లో కనీస సౌకర్యాలు పాలకవర్గం కల్పిస్తున్నప్పటికీ మార్క్ఫెడ్ సిబ్బంది తగినంతగా లేకపోవడం మూలంగా కొనుగోలు ఆలస్యం అవుతున్నాయి అన్నారు. వెంటనే తగినంత సిబ్బందిని నియమించి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. థంబ్ ఇంప్రెషన్ రాకపోవడం మూలంగా అనేక మంది రైతులు తాము పండించిన పంటను మద్దతు ధర కు అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధరకు, బహిరంగ మార్కెట్లో ధరకు సుమారు క్వింటాల్ కు 700 వ్యత్యాసం ఉండడంతో మధ్య దళారులు రైతులను మభ్యపెట్టి దోచుకుంటున్నారన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్, మండల అధ్యక్షుడు కాయిత లింగారెడ్డి, కోశాధికారి లింగంపల్లి శ్రీనివాస్, రైతులు గుండారపు కుమారస్వామి, ఉప్పేమల్ల సంజీవ్, సమ్మయ్య, భూమి రెడ్డి, రజిత, రాజిరెడ్డి, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ స్పందించిన తీరుపై ప్రజల్లో హర్షం



మంథని మే06(మనం న్యూస్)మంథనిలో కురిసిన అకాల వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా 10వ వార్డు పరిధిలోని తమ్మిచెరువు కట్ట వీది, పద్మశాలివాడ, అపార్ట్మెంట్ ప్రాంతంలోని రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. నాలాల్లో పేరుకుపోయిన చెత్తను వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు స్వయంగా ఒక్కరే తొలగించి నీరు సులభంగా పోయేందుకు మార్గం సుగమం చేశారు. సుమారు రెండు గంటలకు పైగా భారీ వర్షం పడడంతో ఈ దుస్థితి ఏర్పడింది. ఈ దుస్థితిని గ్రహించిన రాజు రాత్రి సమయంలో ఒక్కడే రంగంలోకి దిగి ప్రజల ఇబ్బందులపై స్పందించిన తీరు పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి రాజు ఒక్కడే శ్రమించి బుధవారం మున్సిపల్ సిబ్బందితో దగ్గర ఉండి మరి నాలాలను శుభ్రం చేయించారు.

# బ్యాంకులో ఉచిత వైద్య శిబిరం

గోదావరిఖని, మే 06 (మనం న్యూస్): కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని విద్యానగర్ బ్రాంచ్ యూనియన్ బ్యాంకులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మంది ఉద్యోగులు, సిబ్బంది, కష్టమర్లకు ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బిపి, ఈసిజి, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటిస్తూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులు దరిచేరవని సూచించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది, కస్టమర్లు, వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం నిరంజన్, ఉద్యోగులు, సిబ్బంది, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి

బెల్లంపల్లి, మే 6, (మనం న్యూస్ ) : రైతులు సకాలంలో రుణాలు చెల్లించి పావలా వడ్డీకి అర్హత సాధించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, బ్యాంకు అధికారులతో రైతులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ రైతులు క్రాప్ లోన్లు సకాలంలో తీసుకొని సకాలంలో తిరిగి చెల్లించాలని, చాలా మంది రైతులు సకాలం లో చెల్లించకపోవడంతో వడ్డీ కట్టాల్సి వస్తుందని అన్నారు. సమయం లోపు కట్టి వడ్డీ మఫీ పొందాలని అన్నారు. మార్కెట్ సెక్రెటరీ భాస్కర్ కిసాన్ కాపాస్ ఆప్ గురించి వివరించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా పథకాలను రైతులకు వివరించారు. వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమకుమార్ మాట్లాడుతూ రైతులు బ్యాంకింగ్ సేవలను, మార్కెటింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకర్లు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని కోరారు. కన్నాల సర్పంచ్ నాతరి మల్లమ్మ మాట్లాడుతూ బ్యాంకర్లు రైతులకు పంట కాలానికి ముందస్తుగా పంట రుణాలు ఇవ్వాలని, రైతులు పాత రుణాలు త్వరగా చెల్లించి కొత్త రుణాలు పొందాలన్నారు. అంకుశం ఉపసర్పంచ్ భాను చందర్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రైతులకు రెన్యువల్ రిమైండర్ మెసేజ్ పంపాలని కోరారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఉద్యానవన అధికారి అర్చన కె వి కె శాస్త్రవేత్త సద్వి, ఏఈఓ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత



బెల్లంపల్లి, మే 6, (మనం న్యూస్ ) : బెల్లంపల్లి పట్టణంలోని కాళోజి శాఖ గ్రంథాలయానికి ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణిగుంట్ల ప్రవీణ్ కాంపిటేటివ్ పుస్తకాలు అందజేశారు. ఇటీవల ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా గ్రంథాలయాన్ని సందర్శించిన సందర్భంలో కాంపిటేటివ్ ప్రిపేరవుతున్న విద్యార్థులు పుస్తకాలు అడగటంతో ఆయన కాంపిటేటర్లకు అప్డేట్ వర్షన్ కాంపిటేటివ్ పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు కోరిక మేరకు తగిన పుస్తకాలను తెప్పించి గ్రంథాలయానికి డొనేట్ చేశారు. విద్యార్థులు పట్టదలతో అభ్యసించి లక్ష్యాన్ని చేరుకోవాలని ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణిగుంట్ల ప్రవీణ్ కోరారు. అప్డేట్ వెర్షన్ కాంపిటెటివ్ బుక్స్ అందజేయడం పట్ల గ్రంథాలయంలో ఉచితంగా స్టడీ చేస్తున్న విద్యార్థులు ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కాటన్ టవల్స్ పంపిణీ



కోరుట్ల మే 6 (మనం న్యూస్) : కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కమిషనర్ శ్రీనివాసరావు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎండ దెబ్బ తగలకుండా ఉండటానికి నెత్తికి ఎండ తగలకుండా ఉండేందుకు కాటన్ టవాల్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంతా గంగాధర్ కమిషనర్ శ్రీనివాసరావుడు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పారిశుద్ధ్య కార్మికులు వాటర్ సప్లై ఎలక్ట్రికల్ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను నిర్వహించాలని సూచించారు అలాగే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు కమిషనర్ శ్రీనివాసరావు సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## వెలమ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి

కోరుట్ల మే 6 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర వేలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు మెట్పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, శంకర్, జమున, అక్షయ్ పాల్గొన్నారు.



# సామాన్యుడి నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం



బెల్లంపల్లి, మే 6, (మనం న్యూస్ ) వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు, కొరతతో కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తుందని సిపిఐ నాయకులు ఆరోపించారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద గ్యాస్ ధరల పెంపు, పెట్రోల్, డీజిల్ కొరతకు నిరసనగా రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ అధిక ధరలు కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పంట కోతల సమయంలో డీజిల్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా, కొరతలేదని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ల ధరలను రూపాయలు 993 పెంచడంతో 3100కు చేరుకుందని, సామాన్య ప్రజలు డీజిల్ పెట్రోల్ మీద లీటరుకు 5 రూపాయలు, గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడానికి ఆయిల్ కంపెనీలు ప్రతిపాదనలు పంపించాయని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలను మోడీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం, యుద్ధం కంటే ముందు బ్యారెల్ ముడి చమురు ధర 72 డాలర్లు ఉంటే ఇప్పుడు 126 డాలర్లకు చేరుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలతో హోటల్లు, రెస్టారెంట్లు, చిన్న పెద్ద ఆహార వ్యాపారాల మీద ప్రభావం పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినట్లయితే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరుగుతుందని, విమానయాన సంస్థలు ప్రస్తుతం పెరిగిన ఇంధన ధరలకు అనుగుణంగా విమాన చార్జీలు పెంచాలని కేంద్రాన్ని కోరుతున్నాయన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం వల్ల దేశానికి ఎలాంటి ప్రమాదం లేదని, చమురు గ్యాస్ నిలువలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు గ్యాస్ ధరలు పెంచుతున్నట్లు అని ప్రశ్నించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, డిజిల్ కొరతలను తగ్గించాలను, ఆయిల్ కంపెనీల ప్రతిపాదనలు ఆమోదించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు డిఆర్ శ్రీధర్, కొంకుల రాజేష్, రత్నం రాజం, మేకల రాజేశం, సీనియర్ నాయకులు జూపాక కొమురయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు బొంతల కళారాణి, కాసిపేట స్వర్ణలత, పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూర్ రామచందర్, ఉప్పుల శంకర్, కే తిరుపతి, ఆంధ్రుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




చిగురుమామిడి: మే 6 (మనం న్యూస్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1988-1989వ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న వివిధ గ్రామాలకు చెందిన చిన్ననాటి మిత్రులు దాదాపు 50మంది సోషల్ మీడియా వేదికగా కలుసుకొని సమావేశం అయ్యారు. 37సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా ఆడుతూ పాడుతూ సంతోషంగా గడిపారు. గడచిన రోజులను, కుటుంబ పరిస్థితులను, జీవనోపాధిని గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. బిజీ బిజీ జీవితంలోను ఒక పిలుపుతో అందరూ ఒకే చోట కలవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని వారికి శాలువాలు కప్పి వె-ంమెంటోలు అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి ఒకే చోట సాహపక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సంతోషంలోనే కాదు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురువులు లక్ష్మీనారాయణ, పన్యాల భూపతిరెడ్డి, భూపతి నరసింహారెడ్డి, రాజేశం, పూర్వ విద్యార్థులు గొల్లపల్లి సదాచారి, కరీంనగర్ ఆర్ఐ పూదరి రాజు, చకిలం శ్రీనివాస్, కొమ్మెర మల్లారెడ్డి, మెరుగు శ్రీనివాస్, మకుటం సంపత్, జెట్టి రాజు, నిరుమాళ్ళ శ్రీనివాస్, పన్యాల శ్యాంసుందర్ రెడ్డి, ఎనగందుల కొమరయ్య, చంద్రకళ, శోభ, అమూల్య, లక్ష్మి తిరుమల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడు యాకూబ్ కుటుంబానికి 3వార్డు కౌన్సిలర్ చేయూత

బెల్లంపల్లి, మే 6,(మనం న్యూస్) : బెల్లంపల్లిలోని 3 వార్డు అంబేద్కర్ నగర్‌కు చెందిన మున్సిపల్ పంపు డ్రైవర్ యాకూబ్ మాతృమూర్తి సబేరాబి సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న 3వార్డు కౌన్సిలర్ బిడ్డల సౌజన్య విజయ్ కుమారులు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి నివాళులర్పించారు. ఎన్నికల సమయంలో వార్డులోని నిరుపేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా ఉంటారని, అందులో భాగంగా యాకూబ్ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు బింగి వెంకటేష్, సుంకే సతీష్, జంగపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే రసమయి



శంకరపట్నం మే 6 (మనం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన రాష్ట్ర పాలకులకు ప్రకటనలకే పరిమితమైందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము రైతులను విస్మరించడంతో రైతుల బ్రతుకులు గుక్కి పాలు అవుతున్నాయని, ఐలయ్య అనే రైతు ప్రభుత్వ నిర్లక్ష్యానికే వరి ధాన్యము కుప్పలపై గుండెపోటుతో మృతి చెందాడని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం శంకరపట్నం మండలం గద్దపాక గ్రామ సర్పంచ్ కొయ్యడ పరుశరాములు తండ్రి కొయ్యడ ఐలయ్య వడ్ల ధాన్యము కుప్పలపై గుండెపోటుతో మంగళవారం మృతిచెందగా ఐలయ్య అంత్యక్రియలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని పాడేమోసి అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రసమయి బాలకిషన్ మాట్లాడారు. తెలంగాణలో గత టిఆర్ఎస్, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో హాయంలో రైతులకు పెద్దపీట వేసి రైతుల ముంగిట్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యము కొనుగోలు చేసి 48 గంటలలోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత నాటి టిఆర్ఎస్, బిఆర్ఎస్ ప్రభుత్వము, నాటి ముఖ్యమంత్రి , నేటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు పాలకులకే దక్కిందని, నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి ఎముల రేవంత్ రెడ్డి, పాలకులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండలంలో ప్రభుత్వము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది తప్ప వడ్లకాండ వేయకపోవడంతో, మనస్థాపానికి చెందిన రైతు ఐలయ్య గుండెపోటుకు గురై మృతి చెందాడని ఐలయ్య మృతికి స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత వహించి ఐలయ్య కుటుంబానికి నష్టపరిహారంగా కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ను అందించిన కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట మహిపాల్, వివిధ గ్రామాల సర్పంచులు ,మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైక్లింగ్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం



గోదావరిఖని, మే 06 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం ఎన్టీపిసిలోని శ్రీ మయి గ్రాండ్ లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ అబ్జర్వర్ సురభి వేణు గోపాల్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిలో పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడుగా అసంపెల్లి వాసు, ప్రధాన కార్యదర్శిగా తగరపు శంకర్, ఉపాధ్యక్షులుగా అంబంటి సంతోష్ రావు, కొమురోజు శ్రీనివాస్, టి రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ సహజ రాజేందర్, జూపల్లి తిరుమలరావు, కొయ్యడ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బైరం సతీష్, లీగల్ అడ్వైజర్ గా సంజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా మల్లెమేన కరాటే శ్రీనివాస్, అబ్బ రమేష్, టి శ్రీ వర్షిత, బోయపోతు రాము, దేవేందర్ పెనుగొండ, పోయిల సాగర్ మీ, పసునూటి చందు, మంథని నాగరాజు, నరేందర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైక్లింగ్ మంచి ఆరోగ్య సాధనం అని అన్నారు. సైక్లింగ్ చేయడం వలన గుండె సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు కూడా దూరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సుద్దాల శ్రీనివాస్, సందీప్, హకీం, సతీష్, రవి కిరణ్, రమేష్, చారి, శ్రీనివాస్, రాజేందర్, మధు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# వివోఎలా సమస్యల పరిష్కారానికి సమ్మె నోటీస్



బెల్లంపల్లి, మే 6,(మనం న్యూస్) : వివో ఎలా సమస్యలు పరిష్కారానికి సమ్మె నోటీసును బుధవారం జిల్లా డిఆర్డిఏ, డి ఆర్ డి ఓ పిడి కి వినతి పత్రం అందజేశారు. వివో ఏల సమస్యల పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మె చేయాలని నిర్ణయించడంతో వివో ఎ ల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉంటామని అన్నారు. వివో ఏలకు కనీస వేతనం 20000 ఇవ్వాలని, ఎస్ సి ఆర్ పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, వివో ఏలకు సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షల కల్పించాలని, అర్హులైన వివో ఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, ట్యాబ్ సౌకర్యం కల్పించాలని, జీవో నెంబర్ 58ను సవరించాలని తమ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఈనెల 18వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఐకెపి వివో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జంబోజుల వెంకటేష్, కుంటాల కుమార్, పొట్ట పోశం, జాడి స్వరూప జిల్లాలోని మండల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# డోలి నర్సమ్మ గారి కుటుంబ సభ్యులు ఆదర్శం



బెల్లంపల్లి, మే 6,(మనం న్యూస్) : బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తి లో నేత్రదాత కీ.శే. డోలి నర్సమ్మ కి నివాళి అందించి నేత్రదాత కీ.శే. డోలి నర్సమ్మ గారి కుమారులు డోలి దశరథ్, విజయ్ కుమార్, శేఖర్ మరియు కోడళ్లు, కుమార్తెలు, అల్లుండ్లు, మనుమలు, మనుమరాండ్లు మరియు కుటుంబ సభ్యులని జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్, సభ్యులు అభినందించి కుమారులు దశరథ్, విజయ్ కుమార్, శేఖర్ లకి సదశయా ఫౌండేషన్ తరుపున బుధవారం అభినందన పత్రం అందజేసి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ కీ.శే. డోలి నర్సమ్మ చిరంజీవులు అని తాను మరణించిన నేత్రదానం ద్వారా ఇద్దరి అందులకి చూపుని అందించి వారి ద్వారా తన కళ్ళతో ఈ ప్రంపంచాన్ని చూస్తున్నారు అని అన్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న సమజహితం కొరకు ఇద్దరు అందులకి చూపునిచ్చేందుకు ముందుకు వచ్చి నేత్రదానం నిర్వహించిన నేత్రదాత కీ.శే. డోలి నర్సమ్మ కుటుంబ సభ్యుల స్ఫూర్తితో మన బెల్లంపల్లి ప్రాంతంలో ప్రజలందరూ మరణించిన తరువాత నేత్ర, అవయవ,శరీరాలు వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని నేత్రదానం చేసినపుడు మరణించిన తరువాత ఎనిమిది గంటల లోపు మరణించిన వ్యక్తి యొక్క కళ్లలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని నేత్ర దానం ద్వారా ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించిన ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో అవయవాలు అవసరం ఉన్న ఎనిమిది మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని అలాగే శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాల కి అందించి కొన్ని వేల వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్స కి ఉపయోగపడే అవకాశం ఉందని ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని ప్రజలకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు నాయకులు పోలు శ్రీనివాస్ జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, సహాయ కార్యదర్శులు గొడిసెల శేఖర్ గౌరవ సలహాదారులు ,కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, గోపే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వరిదాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కాసిపేట, మే 6(మనంన్యూస్)కాసిపేట మండలం మల్కెపల్లి గ్రామంలో లో బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం వరిదాన్యం కొనుగుళ్ళు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆత్మ చైర్మన్ ఆర్ సత్తయ్య, ప్యాక్స్ చైర్మన్ తాటిపాముల శంకరయ్య లు మాట్లాడుతూ, దాన్యం కొనుగోలు కేంద్రం రైతులకు అంపుబాటులోకి రావడం తో ఆర్థికంగా, రవాణభారం, సమయపాలనతో అన్ని విధాల కలిసి వస్తుందని అన్నారు. రైతులు పండించిన గిట్టుబాటు ధర, మధ్య దళారుల బెడదా లేకుండా నేరుగా కేంద్రంలో కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి సి చైర్మన్ ఎంబడి కిషన్, సర్పంచ్ లు కొట్నాక రఘు, ఆత్రం కళావతి, రైతులు, తదితరులు పాలహోన్నారు.



# అకాల వర్షంతో తడిసిన ప్రతి గింజను కొనుకోలు చేస్తాం

గోదావరిఖని/అంతర్గాం, మే 06 (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడంతో బుధవారం రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్, అంతర్గాం మండలంలోని అంతర్గాం టిటిఎస్, పొట్యాల, మద్దిర్యాల, సోమనపల్లి, బ్రాహ్మణపల్లి, కుక్కల గూడూరు గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉ ంటుందని, తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు నమోదు చేసి, రైతులకు తగిన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి నష్టాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# షార్ట్ సర్క్యూట్‌తో పంట దగ్ధమైన రైతులకు అండగా ఉంటాం

జమ్మికుంట, మే 6 (మనం న్యూస్): రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని, మంగళవారం వావిలాల నుండి వంతడుపుల వెళ్ళే రహదారిలో జరిగిన అగ్ని ప్రమాదం తెలిసిన వెంటనే అధికారులను రైతులను ఆదుకోవాలని ఆదేశించామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు. బుధవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రైతులతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను, పంట నష్ట పోయిన తీరును రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ ను చూడగానే రైతులు కంటతడి పెట్టగా వారిని ఓదార్చారు. ఇది పూర్తిగా రైతు ప్రభుత్వమని రైతులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన నష్ట పరిహారం అందేలాగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ అర్జున్ గౌడ్, తనుగుల గ్రామ సర్పంచ్ కిరణ్, వార్డ్ సభ్యులు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు మొలుగురి సదయ్య, డైరెక్టర్లు, మండల, పట్టణ అధ్యక్షులు పరశురామ్, రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, సీనియర్ నాయకులు దేశిని కోటి, రాకేష్ రెడ్డి, సాయిని రవి, పూరేళ్ళ రాకేష్, పొనగంటి మధు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షం.. నీటిపాలైన అన్నదాత ఆశలు



జైపూర్ , మే : 6 (మనం న్యూస్) : జైపూర్ మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం వలన రైతన్నల ఆశలు నీటిపాలై నిలువునా మునిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వడ్ల కుప్పలు వర్షపు నీటిలో తడిసి ముద్దవ్వడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుందారం తదితర కేంద్రాల్లో కుప్పల చుట్టూ చేరిన నీటిని రైతులు కాలువల ద్వారా బయటకు పంపాల్సి వచ్చింది. ఈ సందర్భంగా కుందారం అన్నదాతలు మాట్లాడుతూ.. అకాల వర్షానికి తోడు రైస్ మిల్లర్ల 'సిండికేట్' దందా తమకు శాపంగా మారిందని వాపోయారు. ప్రతి 40 కిలోల బస్తాకు అదనంగా మూడు నుంచి నాలుగు కిలోల కోత విధిస్తేనే ధాన్యం దించుకుంటామని మిల్లర్లు కొనుగోలు ప్రక్రియను నిలిపివేయడంపై అన్నదాతలు మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం, మిల్లర్ల అక్రమాల వల్లే తమకు ఈ దుస్థితి దాపురించిందని, తక్షణమే జిల్లా యంత్రాంగం స్పందించి తూకంలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి, తడిసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మను ముద్రించాలి

పెద్దపల్లి టౌన్ మే 06 (మనం న్యూస్) దేశంలో చలామణిలో ఉన్న కరెన్సీ నోట్లపై రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహానీయులైన పూలే, సావిత్రి బాయి, అంబేద్కర్ జీవిత చరిత్రలతో పాటు, రాజ్యాంగంలోని అంశాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా పాఠ్యాంశాలలో చేర్చాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించేందుకు ఒత్తిడి తెచ్చేలా ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అదే విధంగా నిట్టూర్ పాఠశాలలో జరిగిన దురదృష్ట సంఘటన చాలా బాధాకరమని, ఈ ఘటన యావత్ ఎస్సీ, ఎస్టీ కులాల వారి మనోభావాలు దెబ్బతీసాయన్నారు. నిట్టూరు కేసు చాలా పెద్దదని, దీని పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. నిట్టూరు సంఘటనను ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు అసెంబ్లీ, పార్లమెంట్లో లేవనెత్తి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ సంస్కృతిక రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి, సొసైటీ రాష్ట్ర కార్యదర్శి క్యాదాసి రాజేశం, సొసైటీ జిల్లా అధ్యక్షులు బుల్లయ్య, సొసైటీ నాయకులు మట్ట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




# క్రీడాశాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు ఘన సత్కారం

సుల్తానాబాద్, మే 06 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు అశోక్ కుమార్ ను పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ లోనీ సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బుధవారం పెద్దపల్లి పర్యటనకు వచ్చిన ఆయన సుల్తానాబాద్ లో పర్యటించారు. డిప్యూటీ డైరెక్టర్ గా నియామకమైన తర్వాత తొలిసారిగా సుల్తానాబాద్ రావడంతో ఆయనకు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఘన స్వాగతం పలికింది. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మ-ంస్త్యాల రవీందర్ ఆయన కు పుష్ప గుచ్ఛాన్ని అందించి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. చిన్న వయసులోనే డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొంది యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని అభివృద్ధి చెందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు కంచుకోట సుల్తానాబాద్ అని కొనియాడారు. ఇక్కడి నుంచి ఎందరో క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదిగారని జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఘనత సుల్తానాబాద్ కి దక్కిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శులు , ఉపాధ్యక్షులు అమిరిశెట్టి తిరుపతి, అంతటి శంకరయ్య, బైరగోని రవీందర్ గౌడ్, తెలంగాణ ఒలంపిక్ సంఘం సభ్యులు సిలివేరి మహేందర్, ఖేలో ఇండియా కోకో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, శెట్టి శ్రీనివాస్, సిలివేరి రాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్లో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

కరీంనగర్ మే 6(మనం బ్యూరో).. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరీంనగర్లో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో,ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంట శ్రీనివాస్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ నాగారపు హరికృష్ణ , మున్సిపల్ మెప్మాసెక్షన్ సిబ్బంది ఆర్పీలు రమ్య మరియు కల్పన మున్సిపల్ సిబ్బంది తంగళ్ళపల్లి కళ్యాణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై జీరో టాలరెన్స్

**-చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు**

**-గోరక్షణ పేరుతో హింసకు పాల్పడవద్దు**

**-రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**






గోదావరిఖని, మే 06 (మనం న్యూస్): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అక్రమంగా పశువులను తరలించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఏలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ (విహెచ్‌పి యువజన విభాగం), రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, హిందూవాహిని, శ్రీరామ్ సేన, హిందూ యువవాహిని సభ్యులతో పశువుల అక్రమ రవాణా నిరోధంపై బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీస్ శాఖ చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిపెద్ద పిల్లి జిల్లాలో మొత్తం 02 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బసంత్‌నగర్ టోల్‌గేట్ చెక్‌పోస్ట్, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుబ్బపల్లి చెక్‌పోస్ట్, సుల్తానాబాద్, గుంపుల ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచుతున్నామని, పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఇది మూగజీవాల పట్ల క్రూరత్వానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ యాక్ట్, కౌ స్లాటర్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) చట్టాల కింద కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు. గోరక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం



జమ్మికుంట, మే 6 (మనం న్యూస్): అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన “99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు కార్యక్రమం ” తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతు వారోత్సవంలో భాగముగా “వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు” అనే అంశములపై రైతులకు మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్వప్న సదానందం మాట్లాడుతూ... రైతులకు కావాలసిన అన్ని సౌకర్యా సదు-పాయాలు మార్కెట్లో కల్పించడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు విక్రయించాలని సూచించారు. రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించకుండా నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని అన్నారు. రైతులు పంట ఉత్పత్తులను విక్రయించడానికి మార్కెట్ యార్డ్ కు వచ్చే క్రమంలో లేదా మార్కెట్లో విక్రయించి ఇంటికి వెళు తున్న క్రమంలో ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగి రైతు చనిపోతే రూ. ఒక లక్ష, శాశ్వత అంగవైకల్యం అయితే రూ. 75 వేలు, తాత్కాలిక అంగవైకల్యం జరిగితే రూ. 25 వేల భీమా సౌకర్యం మార్కెట్ కమిటి ద్వారా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదర్శ రైతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన రైతులకు మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్, వాటర్ బాటిళ్ళు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎస్. రాజా, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, సభ్యులు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్, రాజేశ్వర రావు, సదానందం, సురేష్, దీక్షిత్, శ్రీనివాస్ రెడ్డి, రషీద్ పాషా, తిరుపతి, శ్యామ్ కుమార్, శ్రీనివాస్, కేడిసిసి బ్యాంక్ సిబ్బంది, ప్యాక్స్ సిబ్బంది, సహకార బ్యాంక్ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది, వ్యాపారస్తులు, హమాలీ, దాడువై కార్మికులు, ఆడకూలీలు, రైతు ప్రతినిధులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందచేత



కాసిపేట, మే 6(మనంన్యూస్)కాసిపేట మండలం పెద్దనపల్లి (నాయకపుగూడెం) గ్రామానికి చెందిన పల్లె బాపు, ఇటీవలే వడదెబ్బ సోకి మృతి చెందగా, ఆ నిరుపేద గిరి కుటుంబానికి స్థానిక యువకులు రూ, 12 250 లు ఆర్థిక సహాయం అందించి మానవీయత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెండే పోశం, సోమని రాజం, భూనేని రాజు ఎల్లయ్య, సోమని శ్రీను, సది, నవీన్, మధునయ్య, గణేష్, చెండే రవి, పల్లె రమేష్, పోసు, శిరీష, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్‌గా వెంకటరమణారెడ్డి బాధ్యతల స్వీకరణ



చిగురుమామిడి:ఏ మే 6 (మనం న్యూస్) : రైతుల సంక్షేమం,సహకార సంఘం అభివృద్ధే లక్ష్యంగా తమకు మరోసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్తామని చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు.బుధవారం చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( ప్యాక్స్) చైర్మన్ గా జంగా వెంకటరమణారెడ్డి,డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మరోసారి సేవ చేసేందుకు అవకాశం రావడం సంతోషంగా ఉందని,రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అంకితభావంతో సేవలను అందిస్తామని తెలిపారు.గత పాలకవర్గమే తిరిగి బాధ్యతలు తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో చైర్మన్ తోపాటు పాలకవర్గ సభ్యులమంతా మరోసారి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని రమణారెడ్డి వివరించారు.కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని మిలర్లకు తరలించేలా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జంగా వెంకటరమణారెడ్డిని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు చిట్టుమల్ల శ్రీనివాస్,అందె స్వామి, పోతరవేణి శ్రీనివాస్ యాదవ్,ముద్రకోల రాజయ్య,కూతురు రవీందర్ రెడ్డి,డైరెక్టర్లు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం

కాసిపేట, మే 6(మనంన్యూస్) కాసిపేట మండల కేంద్రం లోని తూర్పుగూడెం లొ బుధవారం పెను ప్రమాదం తప్పింది. రాత్రి సోమగూడెం వైపు వస్తున్న సింగరేణి ఓసి కాంట్రాక్ట్ కు చెందిన లారీ, రోడ్డు కు అడ్డంగా వున్న విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన కేబుల్ ను పట్టుకుని కొంత దూరం వెళ్లడంతో విద్యుత్ కేబుల్ ఒక వైపు తెగిపోయి నేల పై పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. దాంతో రెండు వైపుల వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. సమాచారం అందుకున్న సంబంధిత సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేయించి, కేబుల్ మరమ్మత్తులు చేపట్టి వాహనాలను పునరుద్దరించారు.అయితే వాహనాల రాకపోకలతో రోడ్డు చెడిపోయి గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు యిబ్బంది గా ఉంటున్నదని, రోడ్డు నిర్మించాలని మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. యిపుడు ఏకంగా కరెంట్ తీగలు తెగిపోదానికి సింగరేణి వాహనం కారణం అయిందని, దాంతో ఎలాంటి ప్రమాదం జరుగక పోవడం కొంత ఊరటానిచ్చిందని, ఇప్పటికైనా అధికారులు రోడ్డు నిర్మించాలని, కిందకు వేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోళ్ల నత్తనడక... రైతులకు తీవ్ర ఇబ్బందులు



జైపూర్, మే 6 (మనం న్యూస్): జైపూర్ మండలవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం ముదిగుంట, జైపూర్ ఐకేపీ కేంద్రాలను సందర్శించిన సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్ మాట్లాడుతూ.. అధికారుల నిర్లక్ష్యం వల్ల గత పది, పదిహేను రోజులుగా ధాన్యం కల్లాల్లోనే నిలిచిపోయిందన్నారు.అకాల వర్షాలతో రైతులు భారీగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.తరుగు పేరుతో కోతలు విధించకుండా వెంటనే తూకం వేసి, ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.సరిపడా గన్నీ బ్యాగులు సరఫరా చేయాలని, లారీల కొరత లేకుండా చూడాలని, దళారుల దోపిడీని అరికట్టి ఐకేపీ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. సురేందర్, తిరుపతి, మల్లేష్, రైతులు లచ్చయ్య, ఓదెలు, సత్తిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం పరిశీలన.. రైతులకు అండగా ప్రభుత్వం



జైపూర్ , మే : 6 (మనం న్యూస్) : జైపూర్ మండలంలోని టేకుమట్లలో వర్షాల కారణంగా తడిసిన ధాన్యం సమస్యపై ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించిందని స్థానిక సర్పంచ్ బల్ల వెంకటేష్ తెలిపారు. అడిషనల్ కలెక్టర్ వడాల రాములు, తహశీల్దార్ వనజారెడ్డి బుధవారం స్వయంగా కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు భరోసానిచ్చారు. రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉ ందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. అనంతరం సర్పంచ్ బల్ల వెంకటేష్ మాట్లాడుతూ.. రైతుల కష్టం వృథా కాకుండా తడిసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి రైతుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సర్పంచ్ ప్రత్యేక చొరవ చూపి అధికారులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో అన్నదాతల సమస్యలను పరిష్కరిస్తుండటం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తంచేశారు.

## ఉప మండలంలో ఘనంగా హిందూ సమ్మేళనం




రామడుగు మే 6(మనం న్యూస్)...రామడుగు ఖండ దేశరాజు పల్లి ఉపమండలలో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. దేశ రాజు పల్లి ఉప మండలంలోని వెదిర, కొరటపల్లి, గోలి రామయ్య పల్లి, మోతే గ్రామ ప్రజలు మహిళలు హిందూ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి నిర్వాహకుల ఆధ్వర్యంలో చేపట్టిన హోమం, సాంస్కృతిక కార్యక్రమాలు, హనుమాన్ చాలీసాపారాయణం వక్తల సందేశాలు అలరించాయి.. ఈ కార్యక్రమానికి ప్రధానవక్త హాజరైన కరినగర్ విభాగ్ సంపర్క ప్రముఖ్ ఎన్నమనేని అశోక్ రావు, ముఖ్య అతిథి సనక సనంద స్వామీజీ , మహిళా వక్త గుండ్లపల్లి త్రివేణి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ముందు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలోహిందూ సమ్మేళన సమితి బాధ్యులు రామకృష్ణ కలిగేటి ఎల్లన్న, సాయి, డబుల్ కార్ ప్రవీణ్, ఉప్పు రాంకిషన్, ప్రభాకర్ యాదవ్, వేముల రాజేశం, మహిళలు పురుషులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు కలెక్టర్ అభినందనలు



మానకొండూరు మే 6(మనం న్యూస్)..పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బాలసాధనం విద్యార్థినులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బుధవారం సాయంత్రం తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. తిమ్మాపూర్ కేజీబీవీ చదువుతున్న కే సాధన 536 మార్కులు సాధించింది. స్కూల్లో ఫస్ట్ ర్యాంకు సాధించింది. అదేవిధంగా ఇదే స్కూల్లో చదువుతున్న ఎం హారిని 516 మార్కులు సాధించింది. ఆరేపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో చదువుతున్న కే హారినీ 298 మార్కులు సాధించింది. ఈ ముగ్గురు విద్యార్థినుల ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అభినందించారు. ఉన్నత చదువులు చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి యం. సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ) దుర్దాన పర్వీన్, శాంత, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయితో పట్టుబడ్డ నాంపెల్లి వాసులు, నిందితులపై కేసు నమోదు



వేములవాడ మే 6(మనం న్యూస్):వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయాలను పోలీసులు అడ్డుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ శివారులోని చెక్కపల్లి రోడ్డులో ఉన్న పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయించబడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దాడులు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో వారు నాంపెల్లి గ్రామానికి చెందిన జడల నాగరాజు (50) మరియు వడిచర్ల జాన్ ప్రతాప్ రెడ్డి (60)గా గుర్తించారు. వారి వద్ద నుండి 160 గ్రాముల గంజాయిని, సుమారు రూ. 8,000 విలువైన సరుకును, ఒక వివో మొబైల్ ఫోన్‌తో పాటు హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వేములవాడకు చెందిన ఒక వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి, కొంత వినియోగించుకున్న తర్వాత మిగిలిన దానిని విక్రయించేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో అంగీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వేములవాడ టౌన్ పరిధిలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి వంటి నిషేధిత పదార్థాల గురించి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

## పోలీసుల సేవా నిరతి



జైపూర్, మే : 6 (మనం న్యూస్) : జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి అకాల గాలి వాన బీభత్సం సృష్టించడంతో పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై చెట్లు విరిగిపడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ భూమేష్, తన సిబ్బందితో కలిసి వెంటనే రంగంలోకి దిగి ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.గ్రామస్తుల సహకారంతో రహదారిపై పడిపోయిన చెట్లను తొలగించే చర్యలు చేపట్టిన పోలీసులు, స్వయంగా చెట్లు నరికి దారిని సుగమం చేశారు. రక్షణ విధుల్లోనే కాకుండా, సామాజిక బాధ్యతతో పోలీసులు చేసిన ఈ కృషిని చూసి మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

# వడ్ల తడిసిపోవడంతో రైతుల ఆగ్రహం

## కొనుగోలు ప్రక్రియపై అధికారుల నిర్లక్ష్యం ఆరోపణ

## జాతీయ రహదారిపై ధర్నాకు రైతుల సన్నాహాలు

## వేగవంతమైన కొనుగోళ్లకు కోటపల్లి బీఆర్ఎస్ నేతల డిమాండ్



కోటపల్లి మే 06 (మనం న్యూస్) : పారుపెల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో వర్షంతో తడిసిన ధాన్యం సమస్య తీవ్రరూపం దాల్చగా, వెంటనే కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు హెచ్చరికలు జారీ చేశారు. పరిస్థితి మారకపోతే జాతీయ రహదారిపై వెయ్యి మంది రైతులతో ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. కోటపల్లి మండలంలోని పారుపెల్లి గ్రామంలో రాత్రి కురిసిన వర్షం కారణంగా వడ్ల కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఈ పరిస్థితిని గమనించిన కోటపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు వడ్ల సెంటర్‌ను సందర్శించి రైతుల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్ తీవ్రంగా స్పందిస్తూ, వడ్ల సెంటర్లలో ధాన్యం తడిసి నష్టపోతున్నా సంబంధిత మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించకపోవడం బాధాకరమని విమర్శించారు. ప్రదేశానికి రావడం మానేసి కేవలం వీడియోల ద్వారా మాట్లాడటం రైతుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. వెంటనే వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో పారుపెల్లి జాతీయ రహదారిపై వెయ్యి మంది రైతులతో భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువ సోషల్ మీడియా నాయకులు పాల్గొని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు

# తెల్లవారుజామునే పట్టణ పారిశుధ్యంపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పెషల్ ఫోకస్

వేములవాడ,మే 6(మనం న్యూస్):వేములవాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా బుధవారం తెల్లవారుజామున 4 గంటలకే ఆయన క్షేత్రస్థాయిలోకి దిగి అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు సందర్శించే రాజన్న పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పారిశుధ్య పనుల్లో సిబ్బంది కానీ, అధికారులు కానీ అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. సానిటేషన్ సిబ్బంది కేటాయింపులు, పనుల ప్రగతిని ఆరా తీస్తూ, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని పుల్కం రాజు పేర్కొన్నారు. భక్తులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేస్తూ, పారిశుధ్య కార్మికులను మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.



# మోదీ సభను విజయవంతం చేయండి..!

మల్యాల,మే 06, ( మనం న్యూస్ ) :రాష్ట్రంలో దాదాపు రూ.7,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్ట్ పనుల ప్రారంభోత్సవానికి తెలంగాణకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చేలా బూత్ స్థాయి నుంచే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా బుధవారం మల్యాల మండలంలో మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమ-రయ్య పాల్గొన్నారు. జిల్లా, మండల, బూత్ స్థాయి నాయకులు హాజరైన ఈ సమావేశంలో ఆయన కీలక విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ లేక, డీఏలు రాక, ఉద్యోగార్థులకు నోటిఫికేషన్లు లేక, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాక, రిటైర్మెంట్ ఉద్యోగులకు వారు దాచుకున్న డబ్బులు వాళ్లకు ఇవ్వక కాంగ్రెస్ సర్కారు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నదని, తెలంగాణలో పారదర్శక పాలన రావాలన్నా, అభివృద్ధి జరగాలన్నా అది బీజేపీతోనే సాధ్యమని అన్నారు. ప్రజలు ఒకసారి ఆశీర్వదిస్తే, అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, తెలంగాణ భవిష్యత్ తరాల



అభ్యున్నతికి బిజెపి అధికారంలోకి రావడం అత్యవసరమని అన్నారు. మోదీ దేశ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణకు విచ్చేస్తున్నారని ఆయనకు ఘన స్వాగతం పలకడం మనందరి బాధ్యతని, ప్రధాని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా అధ్యక్షురాలు కటకం లత, బీ. జవయ్య, మండల అధ్యక్షుడు పొన్నగంటి గౌతం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బొమ్మన పరమేష్, ప్రధాన కార్యదర్శులు పొన్నం సాయికుమార్, పిల్లి రాజశేఖర్, మొద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, మండల ఉపాధ్యక్షులు గుగ్గిల గంగరాజు, కోన శ్రీనివాస్, కార్యదర్శి కట్ట జ్యోతి, ఎంపీటీసీ మాజీ రాచర్ల రమేష్, నీలం రవి, జనగాం రాములు, జవాజి రాజ్ కుమార్, దాసరి విజయ్ కుమార్, దూస రమేష్, మహేష్. శేఖర్, జిల్లాల రమేష్, సంఘ శంకర్, రాఘవేంద్ర, గడ్డ మల్లేశం, మిరుదొడ్డి హరీష్, సందీప్, గంగాధర్, పరశు రాం, వీరబత్తిని మోహన్, భరత్, గమ్మిశెట్టి రాజేశం, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షం అంతులేని శోకం

## -లక్షెట్టిపేట మండలంలో నలుగురు రైతులు మృతి

లక్షెట్టిపేట మే 6 (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లాలో అకాల వర్షం రైతుల ప్రాణాలు బలి గొన్నయీ నిన్న మొన్నటి వరకు ఎండలకు విలవిలలాడిన జనాలు ఇప్పుడు అకాల వర్షానికి ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా రైతులకు అపార నష్టం వాటిల్లింది తాజాగా మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వానకు మంచిర్యాల జిల్లా లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు అకాల వర్షం గాలి దుమారం తో మంచిర్యాల జిల్లా కు చెందిన నాలుగు రైతులు మృతి చెందారు మంగళవారం రాత్రి భారీ వర్షంతో పాటు ఈదురుగాలు వీచాయి దీంతో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలంలో రెండు చోట్ల గోడ మరియు షెడ్డు కూలి నలుగురు రైతులు మృత్యువాత పడ్డారు మండలంలోని కొత్తూరు గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులు తమ ధాన్యం కాపలా ఉన్నారు ఈదురుగాలు రావడంతో రైతులూ దగ్గరలో ఉన్న గోడ వద్దకు చేరుకొని తలదాచుకున్నారు అదే సమయంలో నెలికి లచ్చన్న తన కొడుకుని బస్సు ఎక్కించి అక్కడే గొడ వద్దకు వచ్చారు అక్కడ ఒక్కసారిగా ఈదురుగాలికి గోడ కుప్పకూలడంతో నెలికి లచ్చయ్య తో పాటు రైతుల గుండారపు వెంకటేష్ తనుగుల అభిరామ్ తణుగుల నాగరాజు మృత్యువాత పడ్డారు ఇందులో సిదుల హరీష్ తీవ్రగాయాలయ్యాయి పరిస్థితి విషమం ఉండడంతో కరీంనగర్ కు తరలించారు ఈ ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి



## మృతులకు నష్టపరిహారం ఇవ్వాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

లక్షట్ పేట మండలంలో మంగళవారం రాత్రి మృతి చెందిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు రైతులకు 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని జీవన్ రెడ్డి మరియు దివాకర్ రావు డిమాండ్ చేశారు రాస్తారోకో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రాస్తారోకో నిర్వహించగా భారీగా వాహనాలు నిలిచిపోయాయి ప్రయాణికు లు తీవ్ర ఇబ్బందుల కు గురయ్యారు చివరకు రైతులకు 50 లక్షల నష్టపరిహారం ఇప్పించే విధంగా ప్రభుత్వానికి విన్నవిస్తామని జాయింట్ కలెక్టర్ రాములు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ మే 6(మనం న్యూస్):వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం నాడు రైస్ మిల్లులలో ఆకస్మిక సందర్శనలు నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు మిల్లింగ్ పనులు క్షేత్రస్థాయిలో సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మిల్లర్లకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని, మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ తూకాల్లో తేడాలు రావడం లేదా రైతులకు ఇబ్బందులు కలిగించడం వంటివి జరిగితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు విప్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆయన పేర్కొన్నారు. నిన్నటి రోజున మంత్రుల బృందం అధికారులకు చేసిన దిశానిర్దేశం ప్రకారం, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టామన్నారు. రవాణా సదుపాయాల కోసం అదనంగా లారీలు, వ్యాన్లను సిద్ధం చేస్తున్నామని, అవసరమైతే ధాన్యం తరలింపునకు ట్రాక్టర్లను కూడా వినియోగించుకునే వెసులుబాటు కల్పించామని ఆయన వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆది శ్రీనివాస్, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. రైస్ మిల్లుల్లో ధాన్యం నిల్వతో పాటు, స్థలాభావం ఉన్న చోట జిల్లా కేంద్రంలోని అపరాల్ పార్కు గోదాములలో ధాన్యం తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు భరోసా కల్పించేందుకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు.

# వావిలాల శివారులో మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



జమ్మికుంట, మే 6 (మనం న్యూస్): జమ్మికుంట మండలం వావిలాల గ్రామ శివారులో షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదవశాత్తు 50ఎకరాల్లో మొక్కజొన్న పంట అగ్నికి హవుతయిందనీ, పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. జమ్మికుంట మండలం వావిలాలలో అగ్ని ప్రమాదానికి గురైన మొక్కజొన్న పంటను బుధవారం సాయంత్రం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి భరోసా ఇచ్చారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతి కి వచ్చిందని సంబరపడే లోపే ఇక్కడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం , ట్రాన్స్ఫార్మర్ లోప భూయిష్ట నిర్వహణ వల్ల అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 50 ఎకరాల్లో రైతులు, కౌలు రైతులు పంట నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట పూర్తిగా బుగ్గిపాలైందని , ఇక్కడి రైతులకు కోలుకో లేని దెబ్బ ఏర్పడిందన్నారు. ముఖ్యంగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత రెండు మూడు పర్యాయలు ఇక్కడి ప్రాంతంలో ఇలాగే అగ్ని ప్రమాదాలు సంభవించి పంట నష్టపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రతి ఏటా ఇలాంటి అగ్ని ప్రమాదాలు సంభవించడం సర్వసాధారణమైపోయిందన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు బలయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగిన ఈ ప్రమాదానికి విద్యుత్ శాఖ కూడా బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దొంతర రమేష్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కంకణాల స్వరూప రాణి, రమణారెడ్డి, కెవిడె కుమారస్వామి, మెరుగు శ్రీనివాస్, లింగమూర్తి, పుల్లూరు ఈశ్వర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఏసీపీ



హుజురాబాద్, మే 6 (మనం న్యూస్): 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి హుజురాబాద్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి మండల స్థాయిలో మొదటి మరియు రెండవ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను బుధవారం ఏసీపీ మాధవి తన కార్యాలయంలో అభినందించి, విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి మండల స్థాయిలో ఉన్నత మార్కులు సాధించడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల అవసరమని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం లేకుండా ఈ విజయాలు సాధ్యం కావని అన్నారు.

# ఎస్టీపీపీ బీసీ లైజన్ ఆఫీసర్‌గా వీరబ్రహ్మం నియామకం




జైపూర్ , మే : 6 (మనం న్యూస్) : జైపూర్ మండల కేంద్రంలోని ఎస్‌టిపిపి ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్‌గా పి.వీరబ్రహ్మం నియమితులయ్యారు. ఈ మేరకు కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుంచి జీఎం (పర్సనల్) ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన నియామకం పట్ల ఎస్టీపీపీ ఈడీ సిహెచ్.చిరంజీవి, జీఎంలు ఎం.నరసింహారావు, మదన్మోహన్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అధికారులకు, సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ ఉద్యోగుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. బీసీ, ఓబీసీ అసోసియేషన్ కేంద్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నాగేశ్వరరావు, ఎన్.రమేష్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం కేంద్ర అధ్యక్షుడు డి.పంతులా, అధికారులు జనగామ శ్రీనివాస్, దేవేందర్ సింగ్, కేవీ శ్రీనివాస్, డీజీఎం కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



గంగాధర, మే 06, ( మనం న్యూస్ ) : గంగాధర మండలంలోని ఆచంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు స్థానిక సర్పంచ్ ఆరె తేజశ్రీ రాజశేఖర్ గౌడ్ మజ్జిగ ప్యాకెట్లు, ఓ ఆర్ ఎస్ పంపిణీ చేశారు. వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఎండలో కష్టపడుతున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పంపిణీ చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఎండ తీవ్రతకు దూరంగా ఉండాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎంపీడీవో ధమ్మని రాము ఉపాధి హామీ పనులను పరిశీలించారు.

# గాలివాన సృష్టించిన బీభత్సవం



కాసిపేట, మే 6(మనంన్యూస్)మంగళవారం రాత్రి అతి గాలులతో కురిసిన భారి వర్షం కాసిపేట మండలం లో బీభత్సవం సృష్టించింది. చాలా గ్రామాల్లో కరెంట్ స్థంబాలు, భారి వృక్షాలు నేలకూలాయి. దాంతో సోమగూడెం కె, పల్లంగూడా, తాటిగూడా, తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. పల్లంగూడా లో బుధవారం రాత్రి వరకు కరెంట్ పునరుద్దరించలేదు. తాటిగూడ గ్రామంలో పేదల ఇంటి పైకప్పులు లేచి పోయాయి. మల్కెపల్లి, ధర్నారావుపేట రైతులు సాగుచేసిన వరి పంట దెబ్బతిన్నది. అకాల వర్షం వలన ప్రజలు, రైతులు పలు యిబ్బందులు ఎదుర్కొన్నారు. జరిగిన నష్టం పై సంబంధిత శాఖల అధికారులు అంచనా వేసి ఆదుకోవాలని, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి సన్మానం



జైపూర్ , మే : 6 (మనం న్యూస్) : జైపూర్ కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చల్ల విశ్వంబర్ రెడ్డిని బుధవారం పార్టీ శ్రేణులు, నాయకులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా విశ్వంబర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, మండలంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు సెంటర్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే సత్యం



మల్యాల, మే 06,( మనం న్యూస్ ): మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోళ్లలో వేగం పెంచాలని ఆదేశించి, ఇతర పార్టీల నాయకులు చేస్తున్న అబద్దపు ప్రచారాన్ని నమ్మవద్దని రైతుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం, ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, అగంతం వంశీధర్, సతీష్ రెడ్డి, మహమ్మద్ వలి,రైతులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకం!



చిగురుమామిడి మే 6 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు రాష్ట్ర కార్పొరేషన్ లకు చైర్మన్లు, వైస్ చైర్మన్ లను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది, దీనిలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆంధ్ర ప్రదేశ్ హౌ స్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ చక్రవర్తి ని మున్నూరు కాపు కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా నియామకం చేయడం పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అలాగే మున్నూరు కాపు సామాజిక వర్గం హర్షం వెలిబుచ్చారు, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఇందుర్తి మాజీ శాసనసభ్యులు స్వర్గీయబొమ్మ వెంకన్న కుమారుడైన బొమ్మ శ్రీరాం చక్రవర్తి, తండ్రికి తగ్గ తనయుడుగా తండ్రి సేవాభావాన్ని అందిపుచ్చుకొని పలు సామాజిక కార్యక్రమాల్లో, రాజకీయ రంగాలలో గత మూడు దశాబ్దాలుగా సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి కార్యక్రమాలు నిర్వహించే వ్యక్తిగా మంచి గుర్తింపు పొందిన నాయకుడు, అపారమైన అనుభవం గడించిన నేత బొమ్మ శ్రీరామ చక్రవర్తి ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకుడు, విద్యావేత్త సామాజిక న్యాయానికి కట్టుబడి బిసి వర్గాల అభివృద్ధికి అలాగే పేద ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తి టి పి సిసి డిజిటల్ మెంబర్షిప్ డ్రైవ్ లో 37 వేల మందిని సభ్యులుగా చేర్పించిన క్రియాశీల నాయకుడు, మున్నూరు కాపు విద్యార్థుల కోసం హాస్టల్ నిర్వహిస్తూ, సామాజిక సేవలో పాలుపంచుకుంటున్న నేత ఈ నియామకంతో మున్నూరు కాపు సంఘం మరింత అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని మున్నూరు కాపు నాయకులు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. ఈ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వంగర మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



గోదావరిఖని, మే 06 (మనం న్యూస్): రామగుండం నవ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. వార్డు సందర్శనలో భాగంగా బుధవారం 31వ డివిజన్ భీముని పట్నం, ఆటో నగర్ లో నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవ నిర్మాణంలో భాగశీగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గత కొన్ని రోజులుగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టడం అభినందనీయమని అన్నారు. గత 20 ఏళ్లుగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో వర్షాకాలంలో వరద నీరు ఇళ్ళలోకి వస్తున్నదని అన్నారు. కాలువలలో చెత్త వేయడం మానుకోవాలని అన్నారు. ఇంటిని ఉంచుకున్నంత పరిశు భ్రంగా పరిసరాలను కూడా ఉంచుకోవాలని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. మురికివాడ రహితంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని మేజర్ కాలువలలో యంత్రాలు, మనుషులతో పూడిక తొలగించి శుభ్రం చేశారు. కాలువల్లో పెరిగిన చెట్ల పొదలను తొలగించారు. స్థానిక కార్పొరేటర్ షాహెదా ఆసిఫ్ పాషా, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఇ గురువీర, టిపిఎస్ నవీన్, డిఇ షాబాజ్, ఏఈలు జమీల్, తేజస్విని, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో భారీ వర్షం..గాలివాన బీభత్సం

గోదావరిఖని, మే 06 (మనం న్యూస్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో మంగళవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు ఈ వాతావరణంతో కాస్త ఉపశమనం లభించిన గాలివాన సృష్టించిన బీభత్సానికి పలు ప్రాంతాలలో చెట్లు విరిగి పడ్డాయి. లోతట్టు ప్రాంతాల ఇళ్ళలోకి వర్షపు నీరు చేరడంతో ఇంట్లోని వస్తువులు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి.

గాలివానకు లేచిన ఇళ్ళ పై కప్పులు, గోడలు కూలిపోగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై కరెంట్ సరఫరాను నిలిపివేశారు. వర్షం తగ్గుముఖం పడగానే విద్యుత్ అధికారులు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

## కోటపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**యూరియా వినియోగంపై అవగాహన**

**సన్నబియ్యం రకాల సాగుకు సూచనలు**

**పంటల విభిన్నీకరణపై ప్రోత్సాహం**

కోటపల్లి మే 06 (మనం న్యూస్) : కోటపల్లి మండలం కోటపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యూరియా వినియోగం, మార్కెట్‌కు అనుగుణమైన పంటల ఎంపికపై కీలక సూచనలు అందించారు. బుధవారం కోటపల్లి మండలం కోటపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శా- స్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్యాన శాస్త్రవేత్త డా.యు.స్రవంతి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా యూరియా వినియోగాన్ని సమతుల్యంగా, అవసరానికి అనుగుణంగా చేయాలని అవగాహన కల్పించారు. ప్రస్తుత మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638, బీపీటీ 5204, డబ్ల్యూజిఎల్ 44, హెచ్ఎంటి సోనా వంటి సన్నబియ్యం రకాల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే పంటల విభిన్నీకరణ ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రత్న సాయికృష్ణ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజేష్, పాక్స్ సీఈఓ లక్ష్మణ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు మాళవిక, వైష్ణవి, అనూషతో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై మార్గనిర్దేశం చేశారు.

